# సరస్వతీ వ్రతకల్పము

## సరస్వతీ దేవి విశిష్టత వైభవం

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



# సరస్వతీ వ్రతకల్పము

## భూశుద్ధి :

ఇంటిలో ఈశాన్య మూలలో స్థలమును శుద్ధి చేసి,అలికి,బియ్యపు పిండితోగాని,రంగుల చూర్ణములతోగాని,ముగ్గులుపెట్టి,దైవస్థాపన నిమిత్తమై ఒక పీటను వేయాలి.పీట మరీ ఎత్తుగాని, మరీ పల్లముగానీ ఉండకూడదు.పిదప ఆ పీటకు కూడా చక్కగా పసుపురాసి,కుంకుంమతో బొట్టు పెట్టి,వరిపిండి (బియ్యపుపిండి) తో ముగ్గు వేయాలి. సాధారణంగా అష్టదళ పద్మాన్నే వేస్తారు.పూజచేసేవారు తూర్పు ముఖంగా కూర్చోవాలి.ఏ దైవాన్ని పూజింపబోతున్నారో ఆ దైవం యొక్క ప్రతిమనుగాని, చిత్రపతమునుగాని, ఆ పీట పై ఉంచాలి.ముందుగా పసుపుతో గణపతిని తయారు చేసి (పసుపును షుమారు అంగుళం సైజులో త్రికోణ ఆకృతిలో ముద్దగా చేసి),దానికి కుంకుమ బొట్టు పెట్టి,పిదప ఒక పళ్లెంలోగాని,క్రొత్త తుండు గిద్ద మీద గాని బియ్యం పోసి దానిపై ఒక తమలపాకు నుంచి,అందు పసుపు గణపతి నుంచి అగరువత్తులు వెలిగించాలి.ఇప్పుడు సరస్వతీ పూజకు కావలసిన వస్తువులను అమర్చుకోవాలి.దీపారాధన నైరుతి దిశలో చేయవలెను.

�దీపారాధనకు కావలసిన వస్తువులు - దీపారాధన విధానము�

దీపారాధన చేయుటకు కుంది (ప్రమిద) వెండిది గాని,ఇత్తడిదిగాని,మట్టిది గాని వాడవచ్చును.కుందిలో 3 అడ్డవత్తులు 1 కుంభవత్తి (మధ్యలో)వేసి నూనెతో తడుపవలెను. ఇంకొక అడ్డవత్తి నూనెతో తడిపి ఏకహారతిలో (కర్పూర హారతికి వాడే వస్తువు)వేసి ముందుగా ఏకహారతిలో వేసిన వత్తిని అగ్గిపుల్లతో

వెలిగించి,వెలిగించిన వత్తితో కుందిలోని 1 అడ్డవత్తి 1 కుంభవత్తి వెలిగించవలెను.తర్వాత చేయి కడుక్కుని నూనె కుంది నిండావేసి పిదప ఆ కుందికి మూడుచోట్ల కుంకుమ అలంకారము చేయవలెను. తర్వాత అక్షతలు వేసి దీపారాధనను లక్ష్మీ స్వరూపముగా భావించి నమస్కారము చేయవలెను.కుందిలో మిగిలిన రెండు అడ్డవత్తులు పూజా సమయంలో ధూపము చూపిన తరువాత దీపము చూపించుటకు వాడవలెను.దీపారాధనకునువ్వులనూనెగాని,కొబ్బరినూనెగాని,ఆవునెయ్యి గాని వాడవచ్చును. మనము ఆచమనము చేసినటువంటి పంచపాత్రలోని నీళ్లు దేవుని పూజకు వినియోగించరాదు.పూజకు విడిగా ఒకగ్లాసుగాని, చెంబుగాని తీసుకొని దానిలో శుద్ధ జలమును పోసి ఆ చెంబునకు కలశారాధన చేసి ఆ నీళ్ళు మాత్రమే దేవుని పూజకు ఉపయోగించవలెను.

## శ్రీ సరస్వతీ పూజకుకావలసిన వస్తువులు:

సరస్వతీదేవి బొమ్మ లేదా చిత్రపటము రెండు కానిచో బంగారముతో నైనను,వెండితో నైనను చేసిన కాసు. ధూపమునకు సాంబ్రాణి, కొబ్బరికాయలు,పళ్ళు,పువ్వులు, పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, అక్షతలు, అగ్గిపెట్టె, అగరువత్తులు, వస్త్ర, యజ్ఞోపవీతములు మరియు ప్రత్యేక నివేదనకు స్త్రీ దేవతారాధనకు చలిమిడి,పానకం, వడపప్పు ముఖ్యంగా చేయవలసి యుండును. (పానకం అనగా శుద్ధమైన నీటిలో బెల్లం, ఏలక్కాయపొడి, మిరియాలపొడి కలుపవలెను. వడపప్పు అనగా పెసరపప్పును శుభ్రము చేసి నీటితో నానబెట్టి నానిన వడపప్పును విడిగా తీసి పెట్టుకొనవలెను. మరియు మహానైవేద్యము కొరకు మంచి భక్ష్యములతో,

పిండివంటలతో కూడిన భోజనము తయారుచేసి పెట్టుకొనవలెను. పిమ్మట యజమానులు (పూజచేసేవారు) ఈ దిగువ కేశవనామాలను స్మరిస్తూ ఆచమనం చేయాలి. ఈ నామాలు మొత్తం 24 కలవు.

1 . "ఓం కేశవాయ స్వాహ" అని చెప్పుకుని చేతిలో నీరు తీసుకొని లోనికి తీసుకోవాలి.

2 . "ఓం నారాయణాయ స్వాహ" అనుకుని ఒకసారి

3 ." ఓం మాధవాయ స్వాహ "అనుకుని ఒకసారి జలమును పుచ్చుకోవలెను.తరువాత

4 . "ఓం గోవిందాయ నమః"అని చేతులు కడుగుకోవాలి.

5 . "ఓం విష్ణవే నమః" అనుకుంటూ నీళ్ళు త్రాగి,మధ్యవ్రేలు,బొటన వ్రేళ్ళతో కళ్ళు తుడుచుకోవాలి.

6 ." ఓం మధుసూదనాయ నమః" అని పైపెదవిని కుడునుంచి ఎడమకి నిమురుకోవాలి.

7 . "ఓం తివిక్రమాయ నమః" క్రింది పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

8 . 9 . "ఓం వామనాయ నమః" " ఓం శ్రీధరాయ నమః" ఈ రెండు నామాలు స్మరిస్తూ తలపై కొంచెం నీళ్ళు చల్లుకోవాలి.

10 . ఓం హృషీకేశాయ నమః ఎడమ చేతితో నీళ్ళు చల్లాలి.

11 .ఓం పద్మనాభాయ నమః పాదాలపై ఒకొక్క చుక్క నీరు చల్లుకోవాలి.

12 . ఓం దామోదరాయ నమః శిరస్సుపై జలమును ప్రోక్షించుకోవలెను.

13 . ఓం సంకర్షనాయ నమః చేతివేళ్లు గిన్నెలా వుంచి గడ్డము తుడుచుకోవలెను.

14 . ఓం వాసుదేవాయ నమః వ్రేళ్ళతో ముక్కును వదులుగా పట్టుకోవలెను.

15 . 16 . ఓం ప్రద్యుమ్నాయ నమః ఓం అనిరుద్ధాయ నమః నేత్రాలు తాకవలెను.

17 . 18 . ఓం పురుషోత్తమాయ నమః ఓం అధోక్షజాయ నమః రెండు చెవులూ తాకవలెను.

19 . 20 . ఓం నారసింహాయ నమః ఓం అచ్యుతాయ నమః బొడ్డును స్పృసించవలెను

21 . ఓం జనార్ధనాయ నమః చేతివేళ్ళతో వక్షస్థలం,హృదయం తాకవలెను.

22 . ఓం ఉపేంద్రాయ నమః చేతి కొనతో శిరస్సు తాకవలెను.

23 . 24 ఓం హరయే నమః ఓం శ్రీకృష్ణాయ నమః కుడి మూపురమును ఎడమచేతితోను,ఎడమ మూపురమును కుడుచేతితోను ఆచమనము చేసిన తరువాత ఆచమనము చేసి,వెంటనే సంకల్పము చెప్పుకోవలెను.

ఆచమనము అయిన తరువాత,కొంచెం నీరు చేతితో పోసుకొని నేలపై చిలకరించుతూ ఈ శ్లోకమును పటింపవలెను.

శ్లో || ఉత్తిష్టంతు భూత పిశాచాః యే తే భూమిభారకాః

యే తే షామ విరోధేనా బ్రహ్మ కర్మ సమారభే ||

## ప్రాణాయామమ్యః

ఓం భూః - ఓం భువః ఓంసువః - ఓం మహః - ఓం జనః - ఓం తపః -ఓగ్ం సత్యం - ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీ మహీధీ యోయోనః ప్రచోదయాత్ -

ఓం ఆపోజ్యోతిర సోమృతం బ్రహ్మభూర్భువ స్సువరోం అని సంకల్పము చేప్పుకోనవలెను.

## సంకల్పము:

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్ధిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే ఆద్య బ్రహ్మణః (ఇక్కడ శ్రీమహావిష్ణో రాజ్ఞాయ అని కూడా చెప్పవచ్చు) ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరత ఖండే మేరో ర్ధక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (మనకు శ్రీ శైలము ప్రధాన క్షేత్రము కావున మనము శ్రీశైలమునకు ఏ దిక్కున ఉన్నామో అ దిక్కు చేప్పుకొనవలెను),కృష్ణా గోదావర్యో: మధ్య ప్రదేశే (మనం ఏ ఏ నదులకు మధ్యన ఉన్నామో ఆయా నదుల పేర్లు చేప్పుకొనవలెను),శోభన గృహే (అద్దె ఇల్లు అయినచో వసతి గృహే అనియు,సొంత ఇల్లుయినచో స్వగృహే అనియు చేప్పుకొనవలెను). సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్రమానేన ____________ సంవత్సరే, (ఇక్కడ తెలుగు సంవత్సరము అంటే పూజచేయునప్పుడు ఏ సంవత్సరము జరుగుచున్నదో ఆ సంవత్సరము యొక్క పేరు చెప్పుకొనవలెను ______________ ఆయనే,(సంవత్సరమునకు రెండు ఆయనములు- ఉత్తరాయనము, దక్షిణాయనము. జనవరి 15 మకర సంక్రమణం మొదలు జులై 14 కర్కాటక సంక్రమణం వరకు ఉత్తరాయణం,జులై 15 కర్కాటక సంక్రమణం నుండి మరల జనవరి 14 పెద్ద పండుగ అనగా మకర సంక్రమణం వరకు దక్షిణాయనం .పూజచేయునపుడు ఏ ఆయనము జరుగుచున్నదో

దానిని చెప్పవలెను)......... ఋతు:, (వసంత,గ్రీష్మ,వర్ష మొ||ఋతువులలో పూజ సమయములో జరుగుచున్న ఋతువు పేరు) .........మాసే,(చైత్ర ,వైశాఖ మొ|| పన్నెండు మాసములలో పూజ సమయములో జరుగుచున్న మాసంపేరు) .............పక్షే,(నెలకు రెండు పక్షములు పౌర్ణమికి ముందు శుక్ల పక్షము,అమ్మవాస్యకు ముందు కృష్ణ పక్షములు వీటిలో పూజ జరుగుతున్నసమయమున గల పక్షము పేరు).........తిథౌ,(ఆరోజు తిథి) ...........వాసరే (ఆరోజు ఏ వారమన్నదీ చెప్పుకొని) శభ నక్షత్రే,శుభ యోగే ,శభ కరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం పురుషులైనచో శ్రీమాస్ ......గోత్రస్య ........నామధేయః, శ్రీమత్యః, గోత్రస్య, నామధేయస్య అనియు,స్త్రీ లైనచో శ్రీమతి, గోత్రవతి, నామధేయవతి, శ్రీమత్యాః, గోత్రవత్యాః,నామధేయవత్యాః అనియు (పూజచేయువారి గోత్రము,నామము చెప్పి) నామధేయస్యః ధర్మపత్నీ సమేతస్య (పురుషులైనచో) మమ సహకుటుంబస్య,క్షేమ స్థైర్య వీర్య విజయ అభయఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం ,ధర్మార్ధ కామ మోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాది వృద్ధ్యర్థం సకలవిధ మనోవాంచాఫల సిద్ధ్యర్థం,సర్వాభీష్ట సిద్ధ్యర్థం అని (స్త్రీలు మాత్రము పూజ చేసుకోనునప్పుడు) అఖండిత సర్వ సుఖ సౌభాగ్య సంతతి ఆయు: ఆరోగ్య ఐశ్వర్యాః అభి వృద్ధ్యర్థం అని(దంపతులు కూర్చుని చేసుకోనునపుడు) శ్రీసరస్వతీ దేవతా ముద్దిశ్య సరస్వతీ దేవతా ప్రీత్యర్థం (ఏ దేవుని పూజించుచున్నామో ఆ దేవుని యొక్క పేరు చెప్పుకొని) కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి (నాకు తోచినరీతిలో, నాకు తోచిన నియమములతో,నాకు తోచిన విధముగా,భక్తి శ్రద్ధలతో సమర్పించుకొంటున్న పూజ) ధ్యానావాహనాది

షోడశోపచార పూజాం కరిష్యే. తధంగ కలశ పూజాం కరిష్యే || పిదప కలశారాధనను చేయవలెను.

## కలశ పూజను గూర్చిన వివరణ :

వెండి,రాగి,లేక కంచు గ్లాసులు (లేదా పంచపాత్రలు) రెండిటిలో శుద్ధ జలమును తీసుకొని ఒకదానియందు ఉద్ధరిణినీ,రెండవ దానియందు అక్షతలు,తమలపాకు,పువ్వు ఉంచుకొనవలెను. రెండవ పాత్రకు బయట మూడు వైపులా గంధమును వ్రాసి కుంకుమను అద్దవలెను.ఇట్లు చేయునపుడు గ్లాసును గుండ్రముగా త్రిప్పుచూ గంధమును గాని కుంకుమను గాని పూయరాదు. గంధమును ఉంగరపు వేలితో పూయవలెను.కుంకుమ అక్షతలు వగైరా బొటన,మధ్య,ఉంగరపు వ్రేళ్ళను కలిపి సమర్పించవలెను.యజమానులు (ఒక్కరైతే ఒకరు,దంపతులైతే ఇద్దరూను) ఆ కలశాన్ని కుడిచేతితో మూసిఉంచి, ఇలా అనుకోవాలి.ఈ విధముగా కలశమును తయారు చేసి పూజను చేయునప్పుడు మొదటగా ఈ శ్లోకమును చదువవలెను.

మం|| కలశస్య ముఖే విష్ణు: కంటే రుద్రా స్సమాస్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాత్రు గనాస్మ్రుతాః||
ఋగ్వేదో థ యజుర్వేద స్సామవేదో హ్యధర్వణః
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః

శ్లో || గంగైచ యమునే చైవ కృష్ణే ,గోదావరి,సరస్వతీ,
నర్మదా సింధు కావేర్యా జలే స్మిన్ సన్నిధింకురు ||

ఇక్కడ ఇలా శ్లోకము ముగిసిన తరువాత ఆయాతు శ్రీసరస్వతీ దేవతా (ఏ దేవుని పూజైతే చేస్తున్నామో ఆ దేవుని పేరును చెప్పవలెను)పూజార్థం మమ దురితక్షయ కారకాః కలశోదకేనా ఓం దేవం సంప్రోక్ష్య (కలశ మందలి ఉదకమును దేవుని పై చల్లాలి),ఓం ఆత్మానం సంప్రోక్ష్య అని (ఆ నీటిని తనపై చల్లుకోవాలి) ఓం పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య (పూజా ద్రవ్యములపై కూడా చల్లాలి) కలశమందలి నీటిని పై మంత్రం చదువుతూ పువ్వుతో గాని,ఆకుతో గానీ,చల్లాలి.

## ధ్యానం:

శ్లో || పుస్త కేతుయలోదేవి క్రీడతే పరమార్థతః - తత్ర తత్ర ప్రకుర్వీత ధ్యాన మావాహనాది కంధ్యానమేవం ప్రకుర్వీత సాధవో విజితేంద్రియః ప్రనవాసన మారూడం

తదర్థత్వేన నిశ్చితాం

అంకుశంచాక్ష సూత్రంచ పాశం వీణాంచ ధారిణీ మ్ ముకాహార సమాయుక్తం మోద రూపాం

మనోహరామ్ సితేనా దర్ప ణా భే న వస్త్రేణో పరిభూషితాః సుస్తనే వేదవేద్యాంచ చంద్రార్థ కృత శేఖరామ్

జటాక లా సంయుక్తాం పూర్ణ చంద్ర నిభాననామ్ త్రిలోచనాం మహాదేవీ స్వర్ణ నూపుర

ధారిణీ మ్ కటకై స్వర్ణ రత్నా ద్త్యైర్ముక్తా వలయ భూషితాం,కంబుకంటీం సుతామ్రోషీం

సర్వాభరణ భూషితామ్

కేయూరై ఖలా ద్వైశ్చ ద్యోతయంతీ జగత్రయమ్ శబ్ద బ్రహ్మాత్మికాం దేవి ధ్యాన కర్మ సమాహితః ఓం శ్రీ సరస్వతీ దేవ్యై నమః ధ్యాయామి అని శ్రీ సరస్వతీ దేవిని ధ్యానం చేయవలెను.పిమ్మట షోడశోపచార పూజ చేయవలెను. షోడశోపచారములనగా ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కారం, ప్రదక్షిణములు మొదలగునవి. పిదప షోడశోపచార పూజను చేయవలెను

**ఆవాహనం :**

అత్రాగచ్ఛ జగద్వంద్వే సర్వలోకైక పూజితే,
మయాక్రుతా మిమాం పూజాం గృహాణ జగదీశ్వరీ ||

ఓం శ్రీసరస్వత్యై నమః ఆవాహయామి. ఆవాహనార్ధం అక్షతాం సమర్పయామి.అనగా మనస్పూర్తిగా దేవుని మన ఇంట్లోకి ఆహ్వానించడం.అట్లు మనస్సున స్మరిస్తూ అక్షతలు దేవుని పై వేయవలెను.

**ఆసనం :**

శ్లో || అనేక రత్న సంయుక్తం సువర్ణేన విరాజితం
ముక్తా మణ్యంచితంచారు చాసనం తే దదామ్య హం ||

ఓం శ్రీసరస్వత్యై నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. సింహాసనార్థం అక్షతాం సమర్పయామి. దేవి కూర్చుండుటకై మంచి బంగరుపీట వేసినట్లు అనుకుంటూ అక్షతలు వేయవలెను.

## పాద్యం:

శ్లో || గంధ పుష్పాక్ష తై స్సార్థం శుద్ధ తోయేన సంయుతం,
శుద్ధ స్ఫటిక తుల్యాంగి పాద్యంతే ప్రతిగృహ్యతాం ||

ఓం శ్రీసరస్వత్యై నమః పాదౌ : పాద్యం సమర్పయామి.దేవి కాళ్లు కడుగుకొనుటకు నీరు ఇస్తున్నామని మనసున అనుకుంటూ పువ్వుతో పంచపాత్రలోని నీరు అదే గిన్నెలో ఉద్ధరిణెతో వదలవలెను.

## అర్ఘ్యం :

శ్లో || భక్తా భీష్ట ప్రదే దేవి దేవదేవాది వందితే,
దాత్రుప్రియే జగద్ధాత్రి దదామ్య ర్ఘ్యం గృహాణ మే ||

ఓం శ్రీసరస్వత్యై నమః హస్తౌ: అర్ఘ్యం సమర్పయామి. దేవి చేతులు కడుగుకొనుటకై నీళ్లిస్తున్నానని మనసున తలుస్తూ,ఉద్ధరిణితో నీరు వేరొక గిన్నెలో వదలవలయును.

## ఆచమనీయం :

శ్లో || పూర్ణచంద్ర సమానాభే కోటి సూర్య సమప్రభే,
భక్త్యా సమర్పితం వాణీ గృహాణా చ మనీయకం ||

ఓం శ్రీ సరస్వత్యై నమః ఆచమనీయం సమర్పయామి.అంటూ దేవి ముఖము కడుగుకొనుటకై నీళ్లిస్తున్నామని మనమున తలుస్తూ పైన చెప్పిన పాత్రలో ఉద్ధరిణెతో ఒకమారు నీరు వదలవలెను.

## సూచన :

అర్ఘ్యం,పాద్యం,ఆచమనం మొదలగు వాటికి ఉద్ధరిణెతో నీరు వేరొక పాత్రలో వదలవలెను.అరివేణం (పంచపాత్రకు క్రిందనుంచు పళ్లెము)లో వదలరాదు.

## మధుపర్కం :

శ్లో ||కమల భువన జాయే కోటి సూర్య ప్రకాశే

విశద శుచివిలాసే కో మలాకార యుక్తే

దధి మధు ఘ్రుత యుక్తం క్షీర రంభాఫలాడ్యం

సురుచిర మధుపర్కం గృహ్యతాం దేవవంద్యే ||

ఓం శ్రీ సరస్వత్యై నమః మధుపర్కం సమర్పయామి అని సరస్వతీ దేవికి స్నానం చేయుటకు వస్త్రమిచ్చుచున్నామని తలుస్తూ,ఈ మధుపర్కంను ప్రతిమకు అద్దవలెను.(ప్రత్తిని పెద్ద బొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొన్నదాన్ని మధుపర్కం అంటారు).

## పంచామృత స్నానం :

శ్లో || దదిక్షీరఘ్రుతో పేతం శర్కరా మధు సంయుతం,

పంచామృత స్నాన మిదం స్వీకురుష్వ మహేశ్వరీ ||

ఓం శ్రీ సరస్వత్యై నమః పంచామృత స్నానం సమర్పయామి

అని స్నానమునకు పంచామృతములతో కూడిన నీరు ఇచ్చునట్లు భావించి ఆవునెయ్యి,ఆవుపాలు,ఆవుపెరుగు,తేనె,పంచదార కలిపిన పంచామృతమును దేవిపై ఉద్ధరిణెతో చల్లవలెను.

## శుద్ధోదక స్నానం :

శ్లో ||  శుద్ధోదకేనా సుస్నానం కర్తవ్యం విధిపూర్వకం,

సువర్ణ కలశానీ తైర్నానాగంధ సువాసితై: ||

ఓం శ్రీ సరస్వత్యై నమః శుద్ధోదక స్నానం సమర్పయామి. పంచపాత్రలోని శుద్ధ నీటిని పువ్వుతో దేవి పై చల్లవలెను.

## వస్త్రయుగ్మం:

శ్లో ||శకల వస్త్ర ద్వయం దేవి కోమలం కుటిలాలకే,

మయి ప్రీత్యా త్వయా వాణి బ్రహ్మణీ ప్రతిగ్రుహ్యతాం ||

ఓం శ్రీ సరస్వత్యై నమః వస్త్ర యుగ్మం సమర్పయామి. అనుచు వస్త్రమును (పత్తిని పెఅద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండు వైపులా కుంకుమతో అద్దినచో అది వస్త్రమగును.ఇటువంటివి రెండు చేసుకొనవలెను ) దేవియొక్క ప్రతిమకు అద్దవలెను.

## యజ్ఞోపవీతం :

శ్లో || శబ్ద బ్రహ్మత్మికే దేవి శబ్ద శాస్త్ర కృతాలయే,

బ్రహ్మ సూత్రం గృహాణత్వం బ్రహ్మశక్రాది పూజితే ||

ఓం శ్రీ సరస్వత్యై నమః యజ్ఞోపవీతం సమర్పయామి

అని ప్రత్తిని తీసుకొని పసుపుచేత్తో బొటన ప్రేలు,మధ్య ప్రేలితో మధ్య మధ్య నలుపుతూ పొడువుగా చేసి, కుంకుమ అద్దవలెను.దీనిని దేవిపై వుంచవలెను.

## ఆభరణం:

శ్లో ||కటకమకుటహారై ర్నపురై రంగదాణ్యై
ర్వివిధ సుమణి యుక్త్యై ర్మేఖలా రత్న హరై: ||
కమలదళ విలసే కామదే సంగృహీ ష్వ
ప్రకటిత కరుణార్ద్రే భూషితే: భూషణాని ||

ఓం శ్రీ సరస్వత్యై నమః ఆభరణాన్ సమర్పయామి. అనుచు దేవికి ఏదేని బంగారముతో లేదా వెండితో చేసిన స్త్రీలు ధరించెడి ఆభరణములను చేయించిన చో అలంకరించవలెను.లేనిచో పశుపు, కుంకుమ, అక్షతలు, పువ్వులు దేవి పై వేసి నమస్కరించవలెను.

## గంధం:

శ్లో ||కటక మకుటహరై ర్నూపురై రంగ ద్యై ర్వి విధ సుమణియుక్త్యై ర్మేఖలా రత్నహరై: కమలదళ
విలాసే కామదే సంగృహీష్వ ప్రకటిత కరుణార్ద్రే భూరితౌ భూషణాని ఆభరణాని చ, చందనాగరు కస్తూరీ కర్పూరాద్యైశ్చ సంయుతం,గంధం గృహాణ వర దేవి విధి పత్నీర్నమో స్తుతే ||

ఓం శ్రీసరస్వత్యై నమః గంధాన్ సమర్పయామి. ముందుగా తీసిపెట్టుకున్న గంధమును కుడిచేతి ఉంగరం ప్రేలితో దేవి పై చల్లవలెను.

## అక్షతలు:

శ్లో || అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలియాన్ తుండుల నిర్మితాన్

గృహాణ వరదే దేవి బ్రహ్మ శక్తి స్స్వభాత్మ కాన్ ||

ఓం శ్రీసరస్వత్యై నమః అక్షతాన్ సమర్పయామి.

(అక్షతలకు బియ్యమును తడిపి పసుపు వేసి కలుపవలెను).అక్షతలు తీసుకొని సరస్వతీ దేవిపై చల్లవలెను.

## పుష్ప పూజ :

శ్లో || మందారాది సుపుష్పైశ్చ మల్లికాభి ర్మనో హరై:

కరవీరైర్మనోర మైర్వ్య ర్వకుల లై: కేత కై శ్శుభై:

పున్నా గై ర్జాతీ కుసుమై ర్మందారై శ్చ సుశోభి తై:

నీలోత్పలై: శుభై శ్చాన్యై స్తత్కాల తరు సంభ వై :

కల్పితాని చ మాల్యాని గృహాణా మరవందితే.

ఓం శ్రీ సరస్వత్యై నమః పుష్పాణి సమర్పయామి. అని వివిధ రకమైన పువ్వులతో సరస్వతీ దేవిని పూజించవలెను. పిదప అథాంగ పూజను చేయవలెను.ఈ క్రింది నామాలను చదువుతూ పుష్పములతో గాని,పసుపు కుంకుమలతో గాని పూజించవలెను.

## అథాంగ పూజ

ఓం బ్రహ్మణ్యై నమః పాదౌ పూజయామి

ఓం బ్రహ్మణ్య మూర్తయే నమః గుల్ఫౌ పూజయామి

ఓం జగ త్స్వరూపిణ్యై నమః జంఘౌ పూజయామి

ఓం జగదాద్యై నమః జానునీ పూజయామి

ఓం చారువిలాసిన్యై నమః ఊరూ పూజయామి

ఓం కమలభూమయే నమః కటిం పూజయామ

ఓం జన్మహీనాయై నమః జఘనం పూజయామి

ఓం గంభీరనాభయే నమః నాభిం పూజయామి

ఓం హరి పూజ్యాయ నమః ఉదరం పూజయామి

ఓం లోకమాత్రే నమః స్తనౌ పూజయామి

ఓం గాన విచక్షనాయై నమః కంటంపూజయామి

ఓం స్కంధప్ర పూజ్యాయై నమః స్కందౌ పూజయామి

ఓం ఘనబహవే నమః బాహూపూజయామి

ఓం పుస్తక ధారిణ్యై నమః హస్తౌ పూజయామి

ఓం శ్రోత్రియ బంధవే నమః  శ్రోత్రే  పూజయామి

ఓం వేద స్వరూపిణ్యై  వక్త్రం పూజయామి

ఓం సువానిన్యై నమః నాసికాం పూజయామి

ఓం బింబ సమానోష్ఠ్యై నమః ఓష్టౌ పూజయామి

ఓం కమలాచక్షుసే నమః నేత్రే పూజయామి

ఓం తిలకదారిణ్యై నమః ఫాలం పూజయామి

ఓం చంద్రమూర్తయే నమః చికురాన్ పూజయామి

ఓం సర్వప్రదాయై నమః ముఖం పూజయామి

ఓం సరస్వత్యై నమః శిరః పూజయామి

ఓం బ్రహ్మరూపిణ్యై నమః సర్వాంగాణి పూజయామి

అనంతరం 108 పేర్లు గల అష్టోత్తర శతనామావళితో పూజించవలెను. ఇది కూడా ఒకొక్క నామమును చదువుతూ పువ్వులు, పసుపు,లేదా కుంకుమతో పూజించవలెను.

## సరస్వత్యష్టోత్తర శతనామావళి.

ఓం సరస్వ త్యైయ్య నమః

ఓం మహాభద్రాయై నమః

ఓం మహమాయాయై నమః

ఓం వర ప్రదాయై నమః

ఓం పద్మనిలయాయై నమః

ఓం పద్మా క్ష్రైయ నమః

ఓం పద్మవక్త్రాయై నమః

ఓం శివానుజాయై నమః

ఓం పుస్త కధ్రతే నమః

ఓం జ్ఞాన సముద్రాయై నమః ||10 ||

ఓం రమాయై నమః

ఓం పరాయై నమః

ఓం కామర రూపాయై నమః

ఓం మహా విద్యాయై నమః

ఓం మహాపాత కనాశిన్యై నమః

ఓం మహాశ్రయాయై నమః

ఓం మాలిన్యై నమః

ఓం మహాభోగాయై నమః

ఓం మహాభుజాయై నమః

ఓం మహాభాగ్యాయై నమః || 20 ||

ఓం మహోత్సాహాయై నమః

ఓం దివ్యాంగాయై నమః

ఓం సురవందితాయై నమః

ఓం మహాకాళ్యై నమః

ఓం మహాపాశాయై నమః

ఓం మహాకారాయై నమః

ఓం మహాంకుశాయై నమః

ఓం సీతాయై నమః

ఓం విమలా యై నమః

ఓం విశ్వాయై నమః || 30 ||

ఓం విద్యున్మాలాయై నమః

ఓం వైష్ణవ్యై నమః

ఓం చంద్రికాయ్యై నమః

ఓం చంద్రవదనాయై నమః

ఓం చంద్ర లేఖావిభూషితాయై నమః

ఓం సావిత్ర్యై నమః

ఓం సురసాయై నమః

ఓం దేవ్యై నమః

ఓం దివ్యాలంకార భూషితాయై నమః

ఓం వాగ్దేవ్యై నమః || 40 ||

ఓం వసుధాయ్యై  నమః

ఓం తీవ్రాయై నమః

ఓం మహాభద్రాయై నమః

ఓం మహా బలాయై నమః

ఓం భోగదాయై నమః

ఓం  భారత్యై నమః

ఓం భామాయై నమః

ఓం గోవిందాయై నమః

ఓం గోమత్యై నమః

ఓం శివాయై నమః

ఓం జటిలాయై నమః

ఓం వింధ్యవాసాయై నమః

ఓం వింధ్యాచల విరాజితాయై నమః

ఓం చండి కాయై నమః

ఓం వైష్ణవ్యై నమః

ఓం బ్రాహ్మ్యై నమః

ఓం బ్రహ్మజ్ఞా నైకసాధ నాయై నమః

ఓం సౌదామాన్యై నమః

ఓం సుధా మూర్త్యై నమః

ఓం సుభద్రాయై నమః || 60 ||

ఓం సుర పూజితాయై నమః

ఓం సువాసిన్యై నమః

ఓం సునాసాయై నమః

ఓం వినిద్రాయై నమః

ఓం పద్మలోచనాయై నమః

ఓం విద్యా రూపాయై నమః

ఓం విశాలాక్ష్యై నమః

ఓం బ్రహ్మజాయాయై నమః

ఓం మహా ఫలాయై నమః

ఓం త్రయీమూర్త్యై నమః || 70 ||

ఓం త్రికాలజ్ఞాయే నమః

ఓం త్రిగుణాయై నమః

ఓం శాస్త్ర రూపిణ్యై నమః

ఓం శుంభా సురప్రమదిన్యై నమః

ఓం శుభదాయై నమః

ఓం సర్వాత్మికాయై నమః

ఓం రక్త బీజనిహంత్ర్యై నమః

ఓం చాముండాయై నమః

ఓం అంబికాయై నమః

ఓం మూణ్ణాకాయ ప్రహరణాయై నమః || 80 ||

ఓం ధూమ్రలోచనమర్దనాయై నమః

ఓం సర్వదే వస్తుతాయై నమః

ఓం సౌమ్యాయై నమః

ఓం సురా సుర నమస్కృతాయై నమః

ఓం కాళ రాత్ర్యై నమః

ఓం కలాధారాయై నమః

ఓం రూపసౌభాగ్యదాయిన్యై నమః

ఓం వాగ్దేవ్యై నమః

ఓం వరారోహాయై నమః

ఓం వారాహ్యై నమః || 90 ||

ఓం వారి జాసనాయై నమః

ఓం చిత్రాంబరాయై నమః

ఓం చిత్ర గంధా యై నమః

ఓం చిత్ర మాల్య విభూషితాయై నమః

ఓం కాంతాయై నమః

ఓం కామప్రదాయై నమః

ఓం వంద్యాయై నమః

ఓం విద్యాధర సుపూజితాయై నమః

ఓం శ్వేతాననాయై నమః

ఓం నీలభుజాయై నమః || 100 ||

ఓం చతుర్వర్గ ఫలప్రదాయై నమః

ఓం చతురానన సామ్రాజ్యై నమః

ఓం రక్త మధ్యాయై నమః

ఓం నిరంజనాయై నమః

ఓం హంసాసనాయై నమః

ఓం నీలంజంఘాయై నమః

ఓం శ్రీ ప్రదాయై నమః

ఓం బ్రహ్మవిష్ణు శివాత్మి కాయై నమః || 108 ||

## సరస్వత్యష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి

ధూపం: దశాంగం గగ్గులో పేతం సుగంధంచ మనోహరం

ధూపం : గృహాణ కల్యాణి భక్తిత్వం ప్రతిగృహ్యేతామ్

శ్లో|| ఓం శ్రీ సరస్వత్యై నమః దూపమాఘ్రాపయామి. ధూపం సమర్పయామి.అంటూ ఎడమచేత్తో గంటవాయిస్తూ కుడిచేత్తో అగరుబత్తిని తిప్పుతూ పొగను దేవికి చూపవలెను.

**దీపం :** ఘ్రుతావర్తి సంయుక్తం దీపితం దీపమంబికే

గృహాణ చిత్స్వ రూపేత్వం కమలాసన వల్లభే

శ్లో|| ఓం శ్రీ సరస్వత్యై నమః సాక్షాత్ దీపం దర్శయామి. అని మొదట్లో చెప్పిన విధంగా దీపారాధనలో వున్న అదనపువత్తులలో ఒకదానిని తీసుకొని హారతి వెలిగించే దాంట్లో వేసి వెలిగించి గంట మ్రోగిస్తూ ఆ దీపం దేవికి చూపుతూ పై శ్లోకమును చదువవలెను.

**నైవేద్యం:** అపూపాన్ వివిధాన్ స్వాదూన్ శాలిపిష్టోప పాచితాన్

మృదులాన్ గూడా సమ్మిశ్రాన్ సజ్జీరక మరీచికా న్

కదళీపన సామ్రాణి చ పక్వాని సుఫలాని కందమూల వ్యంజనాని సోపదంశం మనోహరం,

అన్నం చతుర్విదోపేతం క్షీరాన్నంచ ఘ్రుతం దధిశీతో దకంచ సుస్వాదు

స్సుకర్పూరై లాది వాసితం,

భక్ష్యభోజ్య సమాయుక్తం నైవేద్యం ప్రతిఘ్రుహ్యాతాం

శ్లో|| ఓం శ్రీ సరస్వత్యై నమః నైవేద్యం సమర్పయామి. అని సరస్వతీ మాతకు భక్ష్య భోజ్యములు, పళ్ళు, పాయసము, కొబ్బరికాయ మొదలునవి దేవివద్దనుంచి దానిపై పువ్వుతో నీళ్లు చల్లుతూ ఎడమ చేత్తో గంటవాయిస్తూ ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అంటూ ఆరుమార్లు చేతితో (చేతిలోని ఉద్ధరిణెతో) దేవికి నివేదనం చూపించాలి.పిదప నైవేద్యానంతరం 'హస్తౌ ప్రక్షాళ యామి'అని ఉద్ధరిణెతో పంచపాత్రలోని నీరు ముందు చెప్పిన ఆర్యపాత్ర (పంచ పాత్ర కాకుండా విడిగా చెంబులో పెట్టుకొనే నీళ్ల పాత్ర )లో వదలాలి.తరువాత 'పాదౌ ప్రక్షాళయామి' అని మరోసారి నీరు ఆర్ఘ్య పాత్రలో ఉద్ధరిణెతో వదలాలి.పునః శుద్ధచమనీయం సమర్పయామి అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి.

**తాంబూలం :** తాంబూలం సకర్పూరం పూగ నాగదళైర్యతం,

గృహాణ దేవదేవేశీ తత్వరూపీ నమోస్తుతే ||

శ్లో|| ఓం శ్రీ సరస్వత్యై నమః తాంబూలం సమర్పయామి. అని చెబుతూ తాంబూలమును (మూడు తమలపాకులు,రెండు వోకచెక్కలు,అరటి పండు

వేసి) దేవివద్ద  ఉంచాలి.తాంబూలం వేసుకున్నాక నోరు కడుక్కొనుటకు నీరు ఇస్తున్నామని తలుస్తూ ,'తాంబూల చరవణా నంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి'అంటూ ఉద్ధరిణెతో నీరు అర్ఘ్య పాత్రలో వదలాలి.పిమ్మట కర్పూరం వెలిగించి

నీరాజనం: నీరాజనం గృహాణత్వం జగదానంద దాయిని,

జగత్తి మిర మార్తాండ మండలేతే నమోనమః ||

శ్లో|| ఓం శ్రీ సరస్వత్యై నమః కర్పూర నీరాజనం సమర్పయామి. అని కర్పూర బిళ్ళలు హారతి కుందిలో వేసి ముందుగా దీపారాధనకు వెలిగించిన దీపంతో వెలిగించి శ్రీ సరస్వతీమాతకు హారతి నీయవలెను.

**పుష్పాంజలి:** శారదే లోకమాతే స్వ మాశ్రి తాభీ ష్ట దాయిని

పుష్పాంజలిం  గృహాణత్వం మయాభాక్త్యా సమర్పిత మ్ ||

సరస్వత్యై నమః పుష్పాంజలిం సమర్పయామి అని పువ్వులను దేవిపై ఉంచి నమస్కరించవలెను.

**మంత్రపుష్పం :** యాకుం దేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా

యా వీణా వరదండ మండిత కరా యా శ్వేత పద్మాసనా

యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభ్రుతిభి ర్దే వై స్సదా పూజితా

సామాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శే ష జాడ్యా పహా

శ్లో|| సరస్వత్యై  నమః యథాశక్తి మంత్ర పుష్పం సమర్పయామి అని చెప్పుకొని అక్షతలు,పువ్వులు,చిల్లర దేవివద్ద  ఉంచవలెను.

**ప్రదక్షిణ నమస్కారాన్ :** పాశాంకుశ ధరా వాణీ వీణాపుస్తక ధారిణీ,

మమ వక్త్రే వసే న్నిత్యం దుగ్ధ కుందేందు నిర్మలా

చతుర్దశ సువిద్యా సురమతే యా సరస్వతీ,

చతుర్ద శేషు లోకేషు సామే వాచి వ సేచ్చిరమ్ ||

పాహిపాహి జగద్వంద్యే నమస్తే భక్త వత్సలే,

నమస్తుభ్యం నమస్తుభ్యం నమస్తుభ్యం నమోనమః ||

ఓం శ్రీ సరస్వత్యై నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.అని చేతిలో అక్షతలు, పువ్వులు, తీసుకొని లేచి నిలబడి మూడుసార్లు ఆత్మ ప్రదక్షిణ చేసి (అనగా తమలో తాము చుట్టూ తిరిగి) పిమ్మట సాష్టాంగ నమస్కారం చేసి (మగవారు పూర్తిగా పడుకుని తలను నెలకు ఆన్చి,ఆడువారు మోకాళ్ల పై పడుకుని కుడికాలు ఎడమ కాలుపై వేసి) తరువాత దేవిపై చేతిలో నున్న అక్షతలు, పువ్వులు చల్లవలెను.

**వాయినదానం :** భారతీ ప్రతిగృహ్ణాతు భారతీ వై దదాతి చ,

భారతీ తారకోభాభ్యాం భారత్యై తే నమే నమః

సరస్వత్యై నమః వాయందానం సమర్పయామి అని శనగలు(నానబెట్టినవి),తాంబూలం(మూడు ఆకులు, వక్క, అరటిపండు), రావికలగుడ్డ,(జాకెట్టు) గుడ్డ, పువ్వులు, 9 రకముల పిండి వంటలు, రకమునకు 9 చొప్పున ఒక పళ్ళెములో పెట్టి, మరొక పళ్ళెములో మూసి, కొంగుపైన కప్పి ముత్తయిదువునకు బొట్టుపెట్టి ఆమెను సరస్వతీ దేవిగా భావించి వాయన మీయవలెను.

**పునఃపూజ:** ఓం సరస్వత్యై నమః పునః పూజాంచ కరిష్యే అని చెప్పుకొని,పంచపాత్రలోని నీటిని చేతితో తాకి,అక్షతలు దేవిపై చల్లుచూ ఈ క్రింది మంత్రములు చదువుకొనవలెను.

చత్రం ఆచ్చాదయామి, చామరం వీచయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, వాద్యం ఘోషయామి, సమస్త రాజోపచార, శక్త్యోపచార, భక్త్యోపచార పూజాం సమర్పయామి అనుకొని, నమస్కరిస్తూ ఈ క్రింది శ్లోకమును చదువుకొనవలెను.

ఏ తత్ఫలం శ్రీ సరస్వతీ మాతర్పణ మస్తు అంటూ అక్షతలు నీటితో పాటు అరవేణంలో వదలవలెను. పిమ్మట 'శ్రీ సరస్వతీ దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి' అనుకొని దేవివద్ద అక్షతలు తీసుకొని తమ తమ తలలపై వేసుకొనవలెను.ఆ పిదప పసుపు గణపతి ఉన్న పళ్ళెము నొకసారి పైకి ఎత్తి తిరిగి క్రింద ఉంచి పసుపు గణపతిని తీసి దేవుని పీటము పై నుంచవలెను. దీనిని ఉద్వాసన చెప్పటం అంటారు.

శ్లో|| యస్య స్మృత్యాచ నామోక్త్యా త పం పూజాక్రియాది షు
న్యూనం సంపూర్ణ తాంయతి సద్యోవందే తమచ్యుత మ్
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్ధన,
యత్పూజితం మాయాదేవ పరిపూర్ణం తదస్తుతే ||

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీ సరస్వతీ దేవతా సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు. శ్రీ సరస్వతీ దేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి అని దేవికి నమస్కరించి ప్రసాదమును స్వీకరించవలెను.

# సరస్వతీ దేవి విశిష్టత వైభవం

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



# సరస్వతీ దేవి విశిష్టత వైభవం

హిందూ మతం లోని ముఖ్యమైన దేవతా మూర్తులలో సరస్వతి చదువుల తల్లిగా ఆరాధింపబడుతుంది.

ఈ దేవి త్రిమూర్తులలో ఒకరైన బ్రహ్మ దేవేరి.

వేదాలు, పురాణాలలో విపులంగాసరస్వతీ నది కూడా ప్రస్తావించబడింది.

కొన్ని పురాణ గాధలు సరస్వతీ దేవి, సరస్వతీ నది చరిత్రలను అనుసంధానిస్తాయి.

నవరాత్రి , వసంత పంచమి ఉత్సవాలలో సరస్వతీదేవి ఆరాధన ప్రముఖంగా జరుగుతుంది.

## స్వరూపం..

ఋగ్వేదంలోనూ, దేవీ భాగవతంలోనూ,

బ్రహ్మ వైవర్త పురాణంలోనూ (2.6.13-95),

పద్మ పురాణంలోనూ సరస్వతి గురించి వివిధ గాధలున్నాయి.

సరస్వతి ఆద్యంత రహిత శక్తి స్వరూపిణి అని

వివిధ స్తోత్రాలలో స్తుతిస్తారు.

బ్రహ్మ సకల సృష్టి కర్త గనుక సరస్వతిని కూడా

బ్రహ్మయే సృష్టించాడని, సృష్టి కార్యంలో తనకు తోడుగా ఉండడానికి తన జిహ్వపై ఆమెను ధరించాడనీ ఒక గాధ. సృష్టి కార్యాన్ని నిర్వహించడానికి బ్రహ్మకు

శక్తి స్వరూపిణిగా సరస్వతిని శ్రీమాతా దేవి ప్రసాదించిందని దేవీ భాగవతం చెబుతున్నది.

సరస్వతిని బ్రహ్మకు విష్ణువు ఇచ్చాడని మరొక గాధ.

వాక్, బుద్ధి, వివేకం, విద్య, కళలు, విజ్ఞానం – వీటన్నింటికీ అధిదేవతగా సరస్వతిని పూజిస్తారు.

ఈ అమ్మవారు అధికంగా హంసవాహినిగా, వీణాపాణిగా, పుస్తకం మాలా ధారిణిగా చిత్రింపబడుతుంది.

సరస్వతి వర్ణనలలో తెలుపు రంగుకు చెందిన వస్తువుల ప్రాముఖ్యం అధికం.

"శారద నీరదేందు ఘనసార పటీర మరాళ మల్లికా హార తుషార ఫేన రజతాచల కాశఫణీశ కుంద మందార సుధా పయోధి సిత తామర సారస వాహినీ శుభాకారత నొప్పు" నది గా బమ్మెర పోతన తన సరస్వతీ స్తుతిలో తెల్ల వస్తువుల పెద్ద జాబితానే ఉట్టంకించాడు.

సరస్వతి ధరించే వీణ పేరు" కచ్ఛపి" .

పరాశక్తి, జ్ఞాన ప్రదాతసరస్వతి –

రాజస్థాస్ లోని పాలరాతి విగ్రహం –

9వ శతాబ్దానికి చెందినది

పరాశక్తి తొలిగా ధరించిన ఐదు రూపాల్లో సరస్వతి ఒకటి. ఆ మాత కేవలం చదువులనే కాదు

సర్వశక్తి సామర్థ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందని

దేవీ భాగవతం నవమ స్కంధం ఐదో అధ్యాయం వివరిస్తోంది.

మహామాయ, భాషా జ్యోతిర్మయి, కళారస హృదయగా సరస్వతీ పూజలందుకొంటోంది.

## జ్ఞాన ప్రదాతగా సరస్వతి – కొన్ని గాధలు.

పూర్వం ఓసారి సనత్కుమారుడు బ్రహ్మ దగ్గరకు వెళ్ళి జ్ఞానాన్ని గురించి చెప్పమన్నాడు.

శ్రీకృష్ణ పరమాత్మ సూచన మేరకు బ్రహ్మ సరస్వతిని స్తుతించి బ్రహ్మజ్ఞానాన్ని పొందాడు.

ఆ తర్వాత ఆయన బ్రహ్మజ్ఞాన సిద్ధాంతం చేసి సనత్కుమారుడికి చెప్పాడు.

అలాగే పూర్వం భూదేవి అనంతుడిని తనకు జ్ఞానాన్ని ఉపదేశించమంది.

అనంతుడు కశ్యపుడి ఆజ్ఞతో పలుకుల తల్లిని స్తుతించాడు.

ఆ తర్వాతనే అనంతుడు నిర్మలమైన జ్ఞానాన్ని సిద్ధాంతీకరించి భూమాతకు చెప్పగలిగాడు.

పూర్వం వ్యాస భగవానుడు పురాణ సూత్రాలను గురించి వాల్మీకిని అడిగాడు.

వాల్మీకి జగదాంబను స్మరించాడు.

అలా ఆయన సరస్వతి దయను పొంది పురాణసూత్ర జ్ఞానాన్ని పొందాడు.

వ్యాసుడు కూడా నూరేళ్ళపాటు పుష్కర తీర్థంలో సరస్వతిని గురించి తపస్సు చేసి వరాన్ని పొంది సత్కవీంద్రుడయ్యాడు.

ఆ తర్వాతే ఆయన వేద విభాగాన్ని, పురాణ రచనను చేశాడు.

ఓసారి ఇంద్రుడు తనకు తత్వజ్ఞానాన్ని ఉపదేశించమని శివుడిని అడిగాడు.

శివుడు దివ్యవాణిని తలచుకొని ఆ శక్తి ప్రభావంతో ఇంద్రుడికి జ్ఞానోపదేశం చేశాడు.

ఆ ఇంద్రుడే బృహస్పతి దగ్గరకు వెళ్ళి శబ్ద శాస్త్రాన్ని చెప్పమన్నాడు.

అప్పుడు బృహస్పతి వెంటనే పుష్కర క్షేత్రానికి వెళ్ళి
వేయి దివ్వ సంవత్సరాల పాటు సరస్వతిని ధ్యానించి శబ్దశాస్త్రం పొందాడు.

పొరపాటున గురువు ఆగ్రహానికి గురై ఓసారి తాను చదువుకున్న చదువునంతా కోల్పోయాడు యాజ్ఞవల్క్య మహర్షి.
అప్పుడాయన శోకార్తుడై పుణ్యప్రదమైన సూర్యస్థానానికి వెళ్ళి సూర్యుడిని గురించి తపస్సు చేశాడు.
సూర్యుడు ప్రత్యక్షమై ఆ మహర్షి భక్తికి మెచ్చి వేదవేదాంగాలను చదివించాడు.
అయితే యాజ్ఞవల్క్యుడికి జ్ఞాపక శక్తి లేక పోవటాన్ని గమనించిన సూర్య భగవానుడు సరస్వతీ స్తోత్రాన్ని భక్తితో నిరంతరం పఠించమని చెప్పాడు.
యాజ్ఞవల్క్య మహర్షి సూర్య భగవానుడు చెప్పినట్టు భక్తితో సరస్వతీ స్తుతి విడవకుండా చేశాడు.
ఆ స్తుతిలో తాను గురుశాపం వల్ల విద్యాహీనుడుగా అయినట్లు, జ్ఞాపక శక్తి కోల్పోయినట్లు చెప్పాడు.
తన మీద దయచూపి జ్ఞాన, జ్ఞాపక శక్తులను ప్రసాదించమని,
విద్యను చక్కగా శిష్యులకు బోధించే శక్తిని,
గ్రంధ రచనా శక్తి, ప్రతిభ గల శిష్యులను తనకు ప్రసాదించమన్నాడు.
సత్సభలలో మంచి విచారణ శక్తిని, సత్య స్వరూపిణి, వ్యాఖ్యాన రూపిణి, వ్యాఖ్యాధిష్టాతృ రూపిణి అయిన సరస్వతిని పదేపదే స్తుతించటంతో ఆ మాత యాజ్ఞవల్క్య మహర్షిని మళ్ళీ సంపూర్ణ జ్ఞానవంతుడిగా, సుకవిగా వెలుగొందమని ఆశీర్వదించింది.
ఈ సరస్వతి స్తుతి అంతా దేవీ భాగవతంలో ఉంది.

## ఆలయాలు..

ఆంధ్రప్రదేశ్...బాసర.

ఆదిలాబాదు జిల్లాలోని బాసర పుణ్యక్షేత్రం

నిర్మల్ పట్టణానికి 35 కి.మీ దూరంలో

గోదావరి నది ఒడ్డున ఉంది.

హైదరాబాదు కు సుమారు 200 కి.మీ. దూరం.

బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రము.

బాసరలో జ్ఞాన సరస్వతి అమ్మవారు మహాలక్ష్మి, మహాకాళి సమేతులై కొలువు తీరి ఉన్నారు.

ఇక్కడి మందిరం చాళుక్యులకాలంలో నిర్మింపబడింది.

ఈ మందిరం సాదా సీదాగా ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నది.

## వరంగల్..

హైదరాబాదు కు సుమారు 48 కి.మీ. దూరం లోగల వరంగల్ లోని ఈఆలయం క్రమంగా ప్రాముఖ్యత సంతరించుకుంటుంది.

## జమ్ము & కాష్మీర్..

కాష్మీర్ లోని శారదా మందిరం అత్యంత పురాతనమైనదిగా చెప్పబడుతున్నది. ఇప్పుడు పాకిస్తాన్ అధీనంలో ఉన్న కాష్మీర్ భూభాగంలో ఉన్న ఈ మందిరం చారిత్రికంగా చాలా ముఖ్యమైనది. కాష్మీర్ చరిత్రకారుడైన కల్హణుడు తన రాజ తరంగిణిలో ఈ మందిరం గురించి విపులంగా వ్రాశాడు.

“నమస్తే శారదా దేవి కాష్మీర మండల వాసిని” అన్న ప్రార్ధన దేశమంతటా వాడబడేది.

శాండిల్య మునికి శారదా దేవి ఇక్కడ (ఎగువ కిషన్ గంజ్ లోయ ప్రాంతంలో) ప్రత్యక్షమైనదని కధనం. దేశమంతటినుండీ పండితులకు ఇది పరమ పవిత్ర క్షేత్రం. ఆది శంకరాచార్యులు, రామానుజాచార్యులు వంటి గురువులు ఇక్కడికి వచ్చి దేవి దర్శనం చేసుకొన్నారని అంటారు.

ఈ మందిరం ఉన్న స్థలాన్ని కూడా కల్హణుడు
(8వ శతాబ్దం) తన కాష్మీర రాజ చరిత్రలో వర్ణించాడు (శిర్హసిల కోట ముట్టడి గురించి చెప్పిన సందర్భంలో Raj. viii- 2556-2706).
అంతకంటె ముందు కాలం గ్రంధం “శారదా మహాత్మ్యం” లో ఈ మందిరానికి వెళ్ళే యాత్రీకుల ప్రయాణ మార్గం వర్ణన ఉంది.
ఆ రెండు వర్ణనల ప్రకారం ఈ మందిరం ఎగువ కిషన్‌గంజ్ లోయ ప్రాంతంలో ఉండాలి.
శాండిల్య మునికి శారదా దేవి ప్రత్యక్షమైనదని చెప్పే స్థలం లోనే ఈ మందిరం నిర్మింపబడింది.
ప్రధానాలయం 22 అడుగుల చదరపు ఆకారంలో నిర్మింపబడింది.
10వ శతాబ్దంలో ‘అల్ బెరూని’ కూడా ఈ మందిరాన్ని వర్ణించాడు.

## కర్ణాటక..శృంగేరి..

కర్ణాటక లోని శృంగేరిలో ఆదిశంకరాచార్యులచే ప్రతిష్టింపబడిన సరస్వతీ మూర్తిని అనేకులు దర్శిస్తారు.

## తమిళనాడు..కూతనూర్..

తమిళనాడులో 'కూతనూర్' వద్ద మరొక సరస్వతీ మందిరం ఉంది. ఈ వూరు మైలాదుతుర్రై – తిరువారూర్ రైలు మార్గంలో పూస్తోట్టమ్ గ్రామానికి ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉంది.

త్రివేణి సంగమానికి సంబంధించిన ఒక కధ ఇక్కడి స్థలపురాణంలో చెబుతారు.

కంబన్ కవి సమకాలీనుడైన ఊతకూత్తల్ కవి జీవితగాధతో ఈ క్షేత్రానికి సంబంధం ఉంది. హంసవాహనయైన ఈ దేవి దర్శనానికి అనేకులు వస్తూ ఉంటారు.

ఇంకా ఈ దేవాలయంలో వినాయకుడు, బ్రహ్మ, నాగరాజు, మురుగన్, హంస, నారద వినాయకుల విగ్రహాలున్నాయి. ఇక్కడ 1941, 1968, 1987 సంవత్సరాలలో కుంభాభిషేకం జరిగింది.

## రాజస్థాన్...పిలానీ..

రాజస్థాన్ లోని పిలానిలో బిర్లా కుటుంబీకులు నిర్మించిన శారదా మందిరం ఉంది.

'బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎండ్ సైన్సెస్' ఆవరణ అయిన విద్యావిహార్‌లో ఈ మందిరం ఉంది.

ఖజురాహో ఖండరీయ మహాదేవ ఆలయం శైలిలో నిర్మింపబడిన ఆధునిక మందిరం ఇది.

ఇంకా..

హిందూమత ప్రభావం ఉన్న బౌద్ధమతంలో కొన్ని చోట్ల మంజుశ్రీ, మహా సరస్వతి, వజ్ర సరస్వతి, ఆర్య వజ్ర సరస్వతి, వజ్ర వీణా సరస్వతి, వజ్ర సారద వంటి పేర్లతో సరస్వతి ఆరాధన జరిగింది.

జైనులు శృతదేవతగా, షోడశ విద్యా దేవతలకు అధికారిణిగా సరస్వతిని ఆరాధించారు.

శ్వేతాంబరులు హంసవాహిని అని ఈ దేవిని స్తుతించారు. "శ్రీ మద్భోజ నరేంద్ర చంద్ర నగరీ విద్యాధరీ" అని భోజుడు వాగ్దేవిని ప్రతిష్టించాడని ప్రసిద్ధి ఉన్నది.

క్రీ.పూ. 2వ శతాబ్దికి చెందిన సరస్వతీ విగ్రహము

ఉత్తర ప్రదేశ్‌లో మధుర సమీపంలోని 'ఖజ్జాలీటీలా' లో లభించింది.

గుప్తరాజులలో ఒకడైన సముద్ర గుప్తుడు

తన సువర్ణ నాణెములపై ఒకవైపు సరస్వతీ దేవిని, మరొకవైపు వీణను ముద్రించాడు.

అలాగే క్రీ.పూ. 550-575 ప్రాంతంలో ఒక గౌడ వంశ రాజుల తన నాణెములపై సరస్వతీ దేవి రూపమును ముద్రించాడు.

క్రీ.శ. 10వ శతాబ్దంలో ఒరిస్సా (ఖచ్చింగ్)లో వీణాపాణియైన సరస్వతి విగ్రహం చెక్కబడింది.

పాల వంశపు రాజుల నాటివని చెప్పబడుచున్న

సరస్వతి విగ్రహాలు పాట్నాలోను, కలకత్తా (హాష్తోష్) మ్యూజియంలోను భద్రపరచబడ్డాయి.

ఇంకా వివిధ మ్యూజియంలలో సరస్వతి శిల్పాలున్నాయి. ఖజురాహోలోని పార్శ్వనాధాలయంలోను, ఖందరీయ మహాదేవాలయంలోను వాగ్దేవి విగ్రహాలున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లోని ఘంటసాలలో క్రీ.పూ. 2వ శతాబ్దికి చెందిన సరస్వతీ విగ్రహం లభించింది.

క్రీ.శ. 10వ శతాబ్దికి చెందిన చాళుక్యుల కాలం నాటి విగ్రహం సామర్లకోట భీమేశ్వరాలయంలో ఉంది. కారెంపూడి, తంజావూరు, హలెబీడు, శ్రీరంగంలలో సరస్వతీ దేవి విగ్రహాలున్నాయి.

## పేర్లు..

అనేక హిందూ దేవతలకు వలెనే సరస్వతి అష్టోత్తర శత నామాలు, సహస్ర నామాలు ఉన్నాయి.

ఇంకా వివిధ స్తోత్రాలలో అనేక నామాలు వాడబడ్డాయి. అయితే శ్రీ సరస్వతీ ద్వాదశ నామస్తోత్రంలో చెప్పబడిన పేర్లు..

1. భారతి
2. సరస్వతి
3. శారద
4. హంస వాహిని
5. జగతీ ఖ్యాత
6. వాగీశ్వర
7. కౌమారి
8. బ్రహ్మ చారిణి

9. బుద్ధి ధాత్రి

10. వరదాయిని

11. క్షుద్ర ఘంట

12. భువనేశ్వరి

ఇదే స్తోత్రం ఆరంభంలో సరస్వతి, వీణాపుస్తక ధారిణి, హంస వాహన, విద్యా దానకరి అన్న సంబోధనలు, చివరిలో బ్రాహ్మీ, పరమేశ్వరి, బ్రహ్మ రూపి అన్న సంబోధనలు ఉన్నాయి.

ఇంకా వివిధ సందర్భాలలో చెప్పబడిన కొన్ని నామములు – అనుష్టుప్, ఆదిత్య, ఈ, ఉక్తి, ఐందవి, కభార్య కాదంబరి, కాషాయ మోహిని, కాషాయ వల్లభ, గీః, గీర్దేవి, గౌః, జుం, పుస్తకమ్, బ్రాహ్మీ, భగవతీ, భారతీ, భాషా, మహాలక్ష్మీః, వర్ణ రూపిణీ, వాక్, వాణీ, వారీ, శారదా, శ్రీః, సావిత్రీ – అన్న నామాలు వాడబడినాయి.

అచ్చ తెలుగులో వివిధ కవులు వాడిన సంబోధనలు –

అంచ తత్తడి చెలియ, తూటిగానపు తేజీగల బోటి (హంస వాహిని)

కలన తపసి తల్లి (నారదుని తల్లి)

చదువుల తల్లి, చదువుల వెలది

తల వాకిటను మెలగు చెలువ, పలుకు చెలి (వాగ్రూప)

నలువ రాణి, వెన్నుని కొడుకు రాణి (బ్రహ్మకు భార్య)

పొత్తము ముత్తో (పుస్తక రూపిణి)

మినుకు జేడియ (విద్యుద్రూపిణి)

లచ్చి కోడలు (లక్ష్మీ దేవికి కోడలు)

వెల్ల ముత్తైదువ (తెల్లని రూపము గలది)

## ప్రార్ధనలు, స్తోత్రాలు..

తెలుగునాట ప్రాచుర్యంలో ఉన్న ఒక పద్యం.

ఇది పోతన రచించిన పద్యమని కొందరంటారు.

తల్లీ నిన్నుదలంచి పుస్తకము చేతస్ బూనితిస్

నీవునాయుల్లంబందున నిల్చి జృంభణముగా సుక్తుల్ సుశబ్దంబు శోభిల్లస్ బల్కుము నాదువాక్కునను సంప్రీతిస్ జగన్మోహినీ పుల్లాబ్జాక్షి సరస్వతీ భగవతీ పూర్ణేందు బింబాననా పెక్కు సంస్కృత ప్రార్థనా స్తుతులతో బాటు తెలుగులో కూడా అనేకానేక స్తోత్రాలున్నాయి. ఏదైనా రచన ఆరంభంలో గురువునూ, వినాయకునీ, తల్లిదండ్రులనూ, ఇష్ట దైవాన్నీ స్తుతించడం

తెలుగు సాంప్రదాయిక రచనలలో ఆనవాయితీ గనుక సరస్వతి స్తుతులు చాలా ఉండవచ్చును.

వాటిలో కొన్ని ఉదాహరణలు క్రింద ఇవ్వబడ్డాయి.

శ్రీ సరస్వతీ నిత్యపూజా విధానము

శ్రీ సరస్వతీ కవచం

శ్రీ మహాసరస్వతీ ధ్యానం

పుస్తక పూజ (అక్షరాభ్యాసం)

శ్రీ సరస్వతీ ప్రార్థన

శ్రీ సరస్వతీ సహస్రనామ స్తోత్రం

శ్రీ సరస్వతీ సహస్ర నామావళి

శ్రీ సరస్వత్యష్టోత్తర శతనామ స్తోత్రం

శ్రీ సరస్వత్యష్టోత్తర శతనామావళి

శ్రీ సరస్వతీ ద్వాదశ నామస్తోత్రం

శ్రీ సరస్వతీ స్తోత్రము (అగస్త్య ప్రోక్తం)

శ్రీ సరస్వతీ సూక్తము

శ్రీ సరస్వతీ గాయత్రి.

## ముఖ్యంగా చదవ వలిసిన శ్లోకాలు

### 1)సరస్వతీ..స్తోత్రమ్..!

యా కుందేందు తుషారహారధవళా యా శుభ్రవస్త్రావృతా

యా వీణావరదండమండితకరా యా శ్వేతపద్మాసనా |

యా బ్రహ్మాచ్యుత శంకరప్రభృతిభిర్దేవైస్సదా పూజితా

సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాడ్యాపహా || 1 |

దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటికమణినిభై రక్షమాలాందధానా

హస్తేనైకేన పద్మం సితమపిచ శుకం పుస్తకం చాపరేణ |

భాసా కుందేందుశంఖస్ఫటికమణినిభా భాసమానాzసమానా

సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా || 2 ||

సురాసురైస్సేవితపాదపంకజా కరే విరాజత్కమనీయపుస్తకా |

విరించిపత్నీ కమలాసనస్థితా సరస్వతీ నృత్యతు వాచి మే సదా || 3 ||

సరస్వతీ సరసిజకేసరప్రభా తపస్వినీ సితకమలాసనప్రియా |
ఘనస్తనీ కమలవిలోలలోచనా మనస్వినీ భవతు వరప్రసాదినీ || 4 ||

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి |
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా || 5 ||

సరస్వతి నమస్తుభ్యం సర్వదేవి నమో నమః |
శాంతరూపే శశిధరే సర్వయోగే నమో నమః || 6 ||

నిత్యానందే నిరాధారే నిష్కళాయై నమో నమః |
విద్యాధరే విశాలాక్షి శుద్ధజ్ఞానే నమో నమః || 7 ||

శుద్ధస్ఫటికరూపాయై సూక్ష్మరూపే నమో నమః |
శబ్దబ్రహ్మి చతుర్హస్తే సర్వసిద్ధ్యై నమో నమః || 8 ||

ముక్తాలంకృత సర్వాంగ్యై మూలాధారే నమో నమః |
మూలమంత్రస్వరూపాయై మూలశక్త్యై నమో నమః || 9 ||

మనోన్మని మహాభోగే వాగీశ్వరి నమో నమః |
వాగ్మ్యై వరదహస్తాయై వరదాయై నమో నమః || 10 ||

వేదాయై వేదరూపాయై వేదాంతాయై నమో నమః |
గుణదోషవివర్జిన్యై గుణదీప్త్యై నమో నమః || 11 ||

సర్వజ్ఞానే సదానందే సర్వరూపే నమో నమః |
సంపన్నాయై కుమార్యై చ సర్వజ్ఞే తే నమో నమః || 12 ||

యోగానార్య ఉమాదేవ్యై యోగానందే నమో నమః |
దివ్యజ్ఞాన త్రినేత్రాయై దివ్యమూర్త్యై నమో నమః || 13 ||

అర్ధచంద్రజటాధారి చంద్రబింబే నమో నమః |
చంద్రాదిత్యజటాధారి చంద్రబింబే నమో నమః || 14 ||

అణురూపే మహారూపే విశ్వరూపే నమో నమః |
అణిమాద్యష్టసిద్ధాయై ఆనందాయై నమో నమః || 15 ||

జ్ఞాన విజ్ఞాన రూపాయై జ్ఞానమూర్తే నమో నమః |
నానాశాస్త్ర స్వరూపాయై నానారూపే నమో నమః || 16 ||

పద్మజా పద్మవంశా చ పద్మరూపే నమో నమః |
పరమేష్ఠ్యై పరామూర్త్యై నమస్తే పాపనాశినీ || 17 ||

మహాదేవ్యై మహాకాళ్యై మహాలక్ష్మ్యై నమో నమః |
బ్రహ్మవిష్ణుశివాయై చ బ్రహ్మనార్యై నమో నమః || 18 ||

కమలాకరపుష్పా చ కామరూపే నమో నమః |
కపాలికర్మదీప్తాయై కర్మదాయై నమో నమః || 19 ||

సాయం ప్రాతః పఠేన్నిత్యం షణ్మాసాత్సిద్ధిరుచ్యతే |
చోరవ్యాఘ్రభయం నాస్తి పఠతాం శృణ్వతామపి || 20 ||

ఇత్థం సరస్వతీ స్తోత్రమగస్త్యముని వాచకమ్ |
సర్వసిద్ధికరం నృణాం సర్వపాపప్రణాశనమ్ || 21 ||

## 2)సరస్వతీ ద్వాదశ నామములు..!!

ప్రథమం భారతీ నామః

ద్వితీయం చ సరస్వతీ

తృతీయం శారదా దేవీ

చతుర్థం హంసవాహినీ

పంచమం జగతీఖ్యాతా

షష్ఠం వాగీశ్వరీ తథా

సప్తమం కుముదినీ ప్రోక్తా

అష్టమం బ్రహ్మచారిణీ

నవమం బుధమాతాచ

దశమం వరదాయినీ

ఏకాదశం చన్ద్రకాన్తిః

ద్వాదశం భువనేశ్వరీ

ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః

జిహ్వాగ్రే వసతే నిత్యం బ్రహ్మరూపా సరస్వతీ!!

## 3)మేధా సూక్తమ్..!!

ఈ స్తోత్రం పఠించడం వలన విద్యార్థులు చదువులో రాణిస్తారు. ఎవరికైనా జ్ఞాపకశక్తి పెరగాలన్నా ప్రతిభా పాటవాలు పెంచుకోవాలన్న ఈ స్తోత్రం నిత్యం పఠించండి

మేధాసూక్తం పఠించలేని వాళ్ళు సరస్వతి కవచాన్ని పఠించవచ్చును.

పొరపాటున గురువు ఆగ్రహానికి గురై ఓసారి తాను చదువుకున్న చదువునంతా కోల్పోయాడు
యాజ్ఞవల్క్య మహర్షి.
అప్పుడాయన శోకార్తుడై పుణ్యప్రథమైన సూర్యస్థానానికి వెళ్ళి సూర్యుడిని గురించి తపస్సు చేశాడు.
సూర్యుడు ప్రత్యక్షమై ఆ మహర్షి భక్తికి మెచ్చి వేదవేదాంగాలను చదివించాడు.

అయితే యాజ్ఞవల్క్యుడికి జ్ఞాపక శక్తి లేక పోవటాన్ని గమనించిన సూర్య భగవానుడు సరస్వతీ స్తోత్రాన్ని భక్తితో నిరంతరం పఠించమని చెప్పాడు.
యాజ్ఞవల్క్య మహర్షి సూర్య భగవానుడు చెప్పినట్టు భక్తితో సరస్వతీ స్తుతి విడవకుండా చేశాడు.

ఆ స్తుతిలో తాను గురుశాపం వల్ల విద్యాహీనుడుగా అయినట్లు, జ్ఞాపక శక్తి కోల్పోయినట్లు చెప్పాడు.
తన మీద దయచూపి జ్ఞాన, జ్ఞాపక శక్తులను ప్రసాదించమని,

విద్యను చక్కగా శిష్యులకు బోధించే శక్తిని,
గ్రంథ రచనా శక్తి, ప్రతిభ గల శిష్యులను
తనకు ప్రసాదించమన్నాడు.
సత్సభలలో మంచి విచారణ శక్తిని, సత్య స్వరూపిణి, వ్యాఖ్యాన రూపిణి, వ్యాక్యాధిష్టాత్రు రూపిణి అయిన సరస్వతిని పదేపదే స్తుతించటంతో ఆ మాత యాజ్ఞవల్క్య మహర్షిని మళ్ళీ సంపూర్ణ జ్ఞానవంతుడిగా, సుకవిగా వెలుగొందమని ఆశీర్వదించింది.
ఈ సరస్వతి స్తుతి అంతా దేవీ భాగవతంలో ఉంది.

యాజ్ఞవల్క్య మునీశ్వరుడు స్నానము చేసి భక్తితో సరస్వతీ దేవిని ఇట్లు స్తుతించెను

స్మృతి శక్తి జ్ఞాన శక్తి బుద్ధి శక్తి స్వరూపిణి ప్రతిభాకల్పనా శక్తిర్యాచ తస్యై నమోనమః
జగన్మాతా ! ఓ సరస్వతీ! గురు శాపమువల్ల స్మృతి, విద్యాహీనుడనై, దుఃఖములో ఉన్న నాపై దయ చూపుము.
ఓ విద్యాధిదేవతా! నాకు జ్ఞానమును, స్మృతిని,
విద్యను, ప్రతిష్ఠను, కవితను,శిష్యులకు బోధించు శక్తిని, గ్రంథరచన చేయు శక్తిని, మంచి మంచి శిష్యుని, సత్సభలో ప్రతిభను, ఆలోచించు శక్తిని ఇమ్ము.
ఇవి అన్నియు నా దురదృష్టమువలన లోపించినవి.
మేధా శక్తికి మూల హేతువైన మేధాదేవిని మేధా సూక్తమ్ ద్వారా ప్రార్థించడం తైత్తరేయారణ్యకంలో కనపడుతుంది.

ప్రతిరోజు మేధా సూక్తం పఠించటం వలన విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ధ పెరిగి మేధా శక్తి మెరుగుపడటమే కాకుండా తెలివితేటలు, మాట్లాడే సామర్థ్యాన్ని పెంచుతుంది.

ఉన్నత విద్యలు అభ్యసించే వారు మేధా సూక్తమ్ పఠించటం ఉత్తమం.

## మేధా సూక్తమ్..!!

ఓం యశ్ఛంద' సామృషభో విశ్వరూ' పః | ఛందోభ్యో ఉధ్యమృతా" థ్సంబభూవ' |

స మేంద్రో' మేధయా" స్పృణోతు |

అమృత' స్య దేవధార' ణో భూయాసమ్ |

శరీ' రం మే విచ' ర్షణమ్ |

జిహ్వా మే మధు' మత్తమా |

కర్ణా" భ్యాం భూరివిశ్రు' వమ్ |

బ్రహ్మ' ణః కోశో' ఉసి మేధయా పి' హితః |

శ్రుతం మే' గోపాయ ||

ఓం శాంతిః శాంతిః శాంతిః' ||

ఓం మేధాదేవీ జుషమాణా న ఆగా" ద్విశ్వాచీ'

భద్రా సు' మనస్య మా' నా |

త్వయా జుష్టా' నుదమా' నా దురుక్తా" న్ బృహద్వ' దేమ విదథే' సువీరాః" |

త్వయా జుష్ట॑ ఋషిర్భ॑వతి దేవి త్వయా బ్రహ్మ॑ఽఽగతశ్రీ॑రుత త్వయా" ।

త్వయా జుష్ట॑శ్చిత్రం విందతే వసు సా నో॑ జుషస్వ ద్రవి॑ణో న మేధే ||

మేధాం మ ఇంద్రో॑ దదాతు మేధాం దేవీ సర॑స్వతీ । మేధాం మే॑ అశ్వినా॑వుభా-వాధ॑త్తాం పుష్క॑రస్రజా । అప్సరాసు॑ చ యా మేధా గం॑ధర్వేషు॑ చ యన్మనః॑ । దైవీం" మేధా సర॑స్వతీ సా మాం" మేధా సురభి॑ర్జుషతాగ్ స్వాహా" ||

ఆమాం" మేధా సురభి॑ర్విశ్వరూ॑పా హిర॑ణ్యవర్ణా జగ॑తీ జగమ్యా । ఊర్జ॑స్వతీ పయ॑సా పిన్వ॑మానా సా మాం" మేధా సుప్రతీ॑కా జుషంతామ్ ||

మయి॑ మేధాం మయి॑ ప్రజాం మయ్యగ్నిస్తేజో॑ దధాతు మయి॑ మేధాం మయి॑ ప్రజాం మయీంద్ర॑ ఇంద్రియం ద॑ధాతు మయి॑ మేధాం మయి॑ ప్రజాం మయి సూర్యో భ్రాజో॑ దధాతు ||

ఓం హంస హంసాయ॑ విద్మహే॑ పరమహంసాయ॑ ధీమహి తన్నో॑ హంసః ప్రచోదయా" త్ ||

ఓం శాంతిః శాంతిః శాంతిః॑ ||

## 4)శారదా ప్రార్థన..!!

నమస్తే శారదే దేవి కాశ్మీరపురవాసిని

త్వామహం ప్రార్థయే నిత్యం విద్యాదానం చ దేహి మే

యా శ్రద్ధా ధారణా మేధా వగ్దేవీ విధివల్లభా
భక్తజిహ్వాగ్రసదనా శమాదిగుణదాయినీ

నమామి యామినీం నాథలేఖాలంకృతకుంతలామ్
భవానీం భవసంతాపనిర్వాపణసుధానదీమ్

భద్రకాళ్యై నమో నిత్యం సరస్వత్యై నమో నమః
వేదవేదాంగవేదాంతవిద్యాస్థానేభ్య ఏవ చ

బ్రహ్మస్వరూపా పరమా జ్యోతిరూపా సనాతనీ
సర్వవిద్యాధిదేవీ యా తస్యై వాణ్యై నమో నమః

యయా వినా జగత్సర్వం శశ్వజ్జీవన్మృతం భవేత్
జ్ఞానాధిదేవీ యా తస్యై సరస్వత్యై నమో నమః

యయా వినా జగత్సర్వం మూకమున్మత్తవత్సదా
యా దేవీ వాగధిష్ఠాత్రీ తస్యై వాణ్యై నమో నమః.

గమనిక:-ఈ శ్లోకాలలో వీలు మేరకు,చక్కగా విద్యార్థులు చదువుకుంటే,చక్కని ఫలితాలు పొందవచ్చు.

సర్వం శ్రీసాయి